# సీఎం కేసీఆర్‌కు ఎదురులేదు

- బలమైన రాజకీయ శక్తిగా బీఆర్ఎస్ • రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



పాలకుర్తి : ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు బొట్టుపెట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

గోదావరిఖని, అక్టోబర్ 6: రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌కు ఎదురులేదని, తెలంగాణలోబలమైన రాజకీయ శక్తి బీఆర్ఎస్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం 12వ డివిజన్‌కు చెందిన 20 మంది యువకులు సంతోష్, భగత్ సింగ్, నరేశ్, రమేశ్, వెంకన్న, వెంకటేష్, తిరుపతి, సదానందం బీఆర్ఎస్ నాయకుడు బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి వలసలు వస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కౌశిక హరి తదితరులున్నారు.

**ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మెగా జాబ్ మేళా**

రామగుండం నియోజక వర్గాన్ని నిరుద్యోగ రహితంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మెగా మేళా పోస్టర్ విడుదల చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో ఈనెల 9న గోదావరిఖని జేఎల్ఎన్ స్టేడియంలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 40 కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిచేందుకు మంత్రి కేటీఆర్ గోదావరిఖనిలో ఐటీ పార్కుకు శంకుస్థాపన చేశారని వివరించారు. వికలాంగులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ నియోజక వర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనకు మెగా జాబ్ మేళా ద్వారా గొప్ప అవకాశం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, నాయకులు కౌశిక్ హరి, ప్రదీప్ రెడ్డి, అనిల్ ప్రసాద్, మారుతి, పిల్లి రమేశ్ పాల్గొన్నారు.

**అందుబాటులో ఉంటున్న అభివృద్ధి చేస్తున్న**

పాలకుర్తి, అక్టోబర్6: కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా గెలిపించాలని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. కొత్తపల్లిలో సిమెంట్ రోడ్డుకు భూమిపూజతోపాటు, బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. కేవలం ఎన్నికల సమయంలోనే కనిపించే కాంగ్రెస్, బీజేపీ నాయకుల కోసం కాకుండా, సాధించుకున్న తెలంగాణలో సమస్యలన్నీ పరిష్కరిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మళ్లీ గెలిపించాలని కోరారు. అందరికీ అందుబాటులో ఉంటున్న తనను రాబోయే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. ఎంపీపీ వ్యాళ్ల అనసూయరాంరెడ్డి, వైస్ఎంపీపీ ఎర్రంస్వామి, సీనియర్ నాయకుడు కౌశికహరి, సర్పంచ్‌లు మల్లెత్తుల శ్రీనివాస్, దుర్గంజగన్, షేర్ల లక్ష్మీపతి, కోలలత, ఎంపీటీసీ సంతపూరి ప్రియాంక, గంగాధరి రమేశ్, ఉపసర్పంచ్‌లు బుట్టి శ్రీకాంత్, మాదాసు సతీశ్, గాజుల ప్రసాద్, గొల్లపల్లి విష్ణుగౌడ్, పార్టీ మండల అధ్యక్షులు ఇంజపూరినవీన్‌కుమార్, నేరేల్ల సాగర్, మాదాసు శంకర్, పొన్నంసత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

**అకెనపల్లిలో అభివృద్ధి పనులకు భూమిపూజ**

అంతర్గాం, అక్టోబర్ 6: అంతర్గాం మండలం అకెనపల్లిలో రూ. 1.45 కోట్లతో ప్రధాన రోడ్లు, డ్రైనేజీ, ముదిరాజ్ సంఘం భవన నిర్మాణం, గ్రామపంచాయతీ కార్యాలయ ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే చందర్ భూమిపూజ చేశారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌ను, రామగుండంలో తనను రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఇక్కడ జిల్లా ఆదనపు కలెక్టర్ అరుణశ్రీ, ఎంపీపీ దుర్గం విజయ, జడ్పీటీసీ ఆముల నారాయణ, నాయకులు కౌశికహరి, సర్పంచ్‌లు మెరుగు పోశం, రాజేశం, ధర్మాజీ కృష్ణ, స్వామి, ప్రవీణ్, సతీశ్, కోల లత, కోఆప్షన్ సభ్యులు గౌస్‌పాషా, బీఆర్ఎస్ నాయకులు తిరుపతి నాయక్, ఎదుపురం వెంకటేశ్, నూక రాజు, మల్లయ్య, కోల్లూరి సతీశ్ ఉన్నారు.



గోదావరిఖని : జాబ్ మేళా పోస్టర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్, నాయకులు

**మేరు భవన్ ప్రారంభం**

కోల్‌సిటీ, అక్టోబర్ 6: గోదావరిఖనిలోని 42వ డివిజన్ పరిధి కల్యాణ్ నగర్‌లో మేరు సంఘం అధ్యక్షుడు కీర్తి నాగరాజు ఆధ్వర్యంలో మేరు భవన్‌ను ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రారంభించారు. అనంతరం మేరు కులస్తులతో ఎమ్మెల్యే ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరు కులస్తులకు కుట్టు మిషన్లు అందజేస్తామనీ, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, బీఆర్ఎస్ నాయకులు కౌశిక్ హరి, రాజ్‌కుమార్, ముప్పిడి సత్య ప్రసాద్, ఓదెల సర్వం, స్వామి, మామిడిశెట్టి వెంకటేశ్వర్లు, వినయ్, వెంకటేష్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి అప్పన్నపేటలో బొట్టు పెట్టి స్వాగతం పలుకుతున్న మహిళ

# ప్రతి ఇంటికో సంక్షేమ పథకం

- సకల సౌకర్యాలు కల్పించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించండి.
- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- అప్పన్నపేట, బొంపల్లిలో ఇంటింటా ప్రచారం

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 6: ప్రతి ఇంటికో సంక్షేమం పథకం అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని, సకల సౌకర్యాలు కల్పిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకోవాలని పెద్దపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అప్పన్నపేటలో శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామశాఖ అధ్యక్షుడు మొల్మూరి విజయారావు, సర్పంచ్ చీకటి స్వరూప పోచాలు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అప్పన్నపేట బస్టాండ్ నుంచి గ్రామంలోని వీధులగుండా మహిళల కోలాట ప్రదర్శన, డప్పు చప్పుళ్ల మధ్య ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.కాంగ్రెస్ హయాంలో కరెంటు కోసం, ఎరువుల కోసం ఎంత గోస పడ్డమో గుర్తు చేసుకోవాల న్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అలాంటి కష్టాలు ఏవీ లేవన్న విషయాన్ని ప్రజలు గమనించాల న్నా రు. బీఆర్ఎస్ మళ్లీ గెలిస్తేనే ఇప్పుడున్న పథకాలన్నీ ఇలాగే కొనసాగుతాయన్నారు. గ్రామంలో 416 మందికి కేసీఆర్ కిట్లు, 1656 మందికి రైతుబంధు, 646 మందికి రూ.14,94,000, సీఎంఆర్ఎఫ్ కింద 152 మందికి రూ.51,17,000, కల్యాణ లక్ష్మి పథకంలో 249 మందికి రూ.1,00,016ల చొప్పున అందజేసినట్లు వివరించారు. గ్రామంలో రూ.2.50 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. మండలంలోని బొంపల్లిలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సాయంత్రం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎస్సీ కాలనీ మహిళలు ఇంటిముందు జై తెలంగాణ అని దీపాలతో అలంకరించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్, పెద్దపల్లి, అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్‌లు మాదిరెడ్డి నర్సింహరెడ్డి, దాసరి చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మర్కులక్ష్మణ్, సర్పంచులు చీకటి స్వరూప పోచాలు, అరికిల్ల లక్ష్మయ్య, ఎంపీటీసీలు మాదిరెడ్డి తిరుపతిరెడ్డి, తోట నర్సమ్మ శ్రీనివాస్, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ ఇనుగాల అనంతరెడ్డి, వైస్ఎంపీపీ ముత్యాల రాజయ్య, సర్పంచ్‌లు చుంచు సదయ్య, అరికిల్ల లక్ష్మయ్య, రాయిశెట్టి కిషన్, మామిడిపల్లి బాపయ్య, ఎలగందుల శంకరయ్య, తీగల సదయ్య, ఉపసర్పంచ్‌లు ఉపసర్పంచ్ ఊరడి లక్ష్మయ్య, బొండ్ల శ్రీనివాస్, నాయకులు తీగల ధర్మపురి, పుట్ట కార్తిక్ యాదవ్, ఈదునూరి నర్సింగ్, కన్వీనర్ మేకల లక్ష్మణ్ యాదవ్, యూత్ అధ్యక్షుడు కొయ్యెడ విక్రమ్‌గౌడ్, వెన్నం రవిందర్, శ్రీధర్ పటేల్, నీలి శ్రీనివాస్, రాపెల్లి శ్రీనివాస్, పంబాల రాంలక్ష్మణ్, ముద్దసాని రాజిరెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మామిడి ఓదెలు, రాజేందర్ బాబు, నాయకులు, చింత పండు సంపత్, కారుపాకల సంపత్‌కుమార్, గోపుకవిత శ్రీనివాస్, మొల్మూరి విజయారావు, ఇరుగురాల అంజయ్య, సద్దాల వెంకన్న, పుల్లూరి భూమేష్, అంతగిరి కొమురయ్య, దామ లక్ష్మి, కల్వల లక్ష్మి, భాగ్య, దామ సదయ్య, బండారి భూమయ్య, కడారి కొమురేష్, నవీన్‌రెడ్డి, అరికిల్ల లింగయ్య, అరికిల్ల అంజయ్య, అరికిల్లసాగర్, అరికిల్ల మధునమ్మ, దబ్బెట చంద్రకళ, పంబాల సదయ్య, సరిత పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణం కూల్చివేత

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 6: రామగుండం ఒకటో డివిజన్ హౌజింగ్‌బోర్డు కాలనీలో ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాన్ని టౌన్ ప్రణాళిక విభాగం అధికారులు శుక్రవారం కూల్చివేశారు. రోడ్డు పక్కన ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని అక్రమించి నిర్మిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదుతో మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో సంబంధిత అధికారి తిరుపతమ్మ సిబ్బందితో వెళ్లి అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు.అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాని కమిషనర్ నాగేశ్వర్ హెచ్చరించారు.

## సంత్ సేవాలాల్ పురస్కారానికి సురేశ్ నాయక్ ఎంపిక

జ్యోతినగర్, అక్టోబర్ 6: ఎన్టీపీసీకి చెందిన లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేశ్ నాయక్ బహుజన సాహితా అకాడమీ(బీఎస్ఏ) అందజేయనున్న సంత్ సేవలాల్ మహారాజ్ జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ సురేశ్ నాయక్‌కు పురస్కారం ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ నెల 15న న్యూఢిల్లీలో జరుగు అవార్డు ప్రధానోత్సవంలో ఈ పురస్కారంను అందుకోనున్నారు. లంబాడీ హక్కుల పోరాట సమితి అవిర్భావం నుంచి సురేశ్ నాయక్ బంజార జాతి హక్కుల కోసం నిరంతరం ఉద్యమించాడు. అలాగే ఆర్ఎంపీగా చేసిన ఉచిత వైద్య సేవలకు గాను ఈ పురస్కారంకు ఎంపికైనట్లు సురేశ్ నాయక్ తెలిపారు.

## సద్వినియోగం చేసుకోవాలి

జూలపల్లి, అక్టోబర్ 6 : తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రేశవేని రాధ సూచించారు. వెంకట్రావ్‌పల్లి పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం పెద్దపల్లి తపాలా శాఖ ఆధ్వర్యంలో 'డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్' కార్యక్రమం ఏర్పాటు చేశారు. రూ. 10 లక్షల ప్రమాద బీమా, ఈజీఎస్ వేతనాలు, ఆసరా పింఛన్ల చెల్లింపులు, చిన్న మొత్తాలు తదితర అంశాలపై వివరించారు. పోస్టాఫీసులో సేవలపై అవగాహన కల్పించడానికి సదస్సులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పెద్దపల్లి తపాలా శాఖ అధికారి పసునూరి ప్రభాకర్, సబ్ డివిజనల్ అధికారి నరేశ్, ఎస్‌పీఎం కొమురయ్య, బీపీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎన్నికలపై అస్పష్టత

**టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి**

గోదావరిఖని, అక్టోబర్ 6: సింగరేణి సంస్థలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలపై ఇంకా అస్పష్టత ఉందని, ప్రస్తుత పరిస్థితిలో ఎన్నికలను వాయిదా వేయాలని 12 కార్మిక సంఘాలు కోరినా ఎన్నికల అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. ఈనెల 11న వెలువడాల్సిన తీర్పును పరిగణలోకి తీసుకోకుండానే ఎన్నికల ప్రక్రియను కొనసాగించడంతోపాటు నామినేషన్లు స్వీకరిస్తున్నారని పేర్కొన్నారు. తప్పనిసరి పరిస్థితిలో శనివారం ఉదయం 11 గంటలకు టీబీజీకేఎస్ నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యంతో మెజార్టీ కార్మిక సంఘాలు ఎన్నికల నిర్వహణకు సంబంధించి కోడ్ ఆఫ్ డిసిప్లెయిన్‌కు సంబంధించి అన్ని విషయాలు పరిగణలోకి తీసుకొని ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఎన్నికల నిర్వహణకు ముందుకు సాగడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీబీజీకేఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ధర్మారం,అక్టోబర్6: కటికెనపల్లిలో సీసీ రోడ్డు పనులకు బీఆర్ఎస్ ప్రతినిధులు శుక్రవారం భూమి పూజ చేశారు. కొండన్నపల్లిలోని 6వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ రూ. 10 లక్షలు కేటాయించారు. కార్యక్రమంలో సర్పంచ్ కారుపాకల రాజయ్య, ఎంపీటీసీ సూరమల్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ రామడుగు గంగారెడ్డి, చామనపల్లి సర్పంచ్ దాసరి తిరుపతి, పార్టీ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు గుజ్జేటి కనకలక్ష్మి, వార్డు సభ్యుడు మానుపాటి సాయిలు,జీపీ కార్యదర్శి సమ్మయ్య,పార్టీ నాయకులు వుల సత్యం,చేపూరి తిరుపతి,మహేందర్ రెడ్డి, బాలరాజ్,రమేష్,ప్రశాంత్, స్థానికులు శ్రీనివాస్, చందు,పోచాలు పాల్గొన్నారు.

## చెరువులో పడి వృద్ధుడి మృతి

ధర్మారం,అక్టోబర్6: ఖిలావనపర్తికి చెందిన మోతె కొండయ్య (70) చెరువులో పడి మరణించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 4న కొండయ్య తన బర్రె,దుడ్డెను మేత కోసం గ్రామ శివారులోని ఎర్రకుంట చెరువు వద్దకు వెళ్లాడు. అక్కడ కాపలా ఉన్న కొండయ్య చెరువులో పడి మరణించాడు. అతను ఎంతకి ఇంటికి రాక పోవడంతో ఆందోళన చెందిన అతని కోసం కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికినా ఆచూకీ దొరకలేదు. మూడు రోజుల తర్వాత శుక్రవారం చెరువులో శవం తేలాడు. హెడ్‌కానిస్టేబుల్ శంకరయ్య సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. శవం కుళ్లిపోవటంతో సంఘటన స్థలంలోనే మృతదేహానికి పోస్టు మార్టం చేశారు. కుమారుడు కుమార స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్తానిక ఎస్ఐ తనుగుల సత్యనారాయణ తెలిపారు.

## బతుకమ్మ చీరెల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్ ,అక్టోబర్ 6: మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దొంతరవేన రజిత మాట్లాడారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు అందరు సంతోషంగా ఉండాలని సీఎం కేసీఆర్ చీరెల పంపిణీ చేస్తున్నారని తలెఇపారు. సీఎం కేసీఆర్ పంపించిన బతుకమ్మ చీరెలను మహిళలు సంతోషంగా స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు వార్డు సభ్యులు, మహిళలు తదితరులు ఉన్నారు.